PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

approved by Govt of INDIA, TELANGANA

DK MEDIA

OUR SERVICES
* NEWS PAPER
* NEWS CHANNEL
* DK GRAPHICS
* DK ADS & PROMOTIONS
* DK PRINTERS
* DK PUBLICATIONS

WE'RE HIRING REPORTERS

for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 01 సంచిక : 328 శనివారం, జూన్ 20 2026, పేజీలు - 5 వెల : 5 రూ/-

### మైనర్లు డ్రైవింగ్ చేస్తూ దొరికితే స్కూల్ పేర్లు

## బయటపెడతాం



**హైదరాబాద్:** రాష్ట్రంలో సోమవారం నుంచి విద్యార్థులు బడి బాట పట్టారు. చిన్నారులు సంక్షేమంగా, సురక్షితంగా ఉండేలా ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే స్కూల్ బస్సులు, ఆటోల ఫిట్‌నెస్ పరీక్షలూ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మైనర్లు డ్రైవింగ్ చేయడం, డ్రగ్స్ వినియోగించడం వంటి అంశాల పట్ల విద్యా సంస్థలను హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు నగరంలోని పలు స్కూల్ యాజమాన్యాలతో కలిసి పలు కీలక విషయాలపై ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు.ఆ పరిస్థితి తీసుకురావద్దు : మైనర్లు డ్రైవింగ్ చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ మేరకు నగరంలోని విద్యాసంస్థల యాజమాన్యాలకు రవీంద్రభారతిలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థుల భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ర్యాష్ డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్‌పై విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. డ్రైవింగ్ చేస్తూ పట్టుబడే మైనర్ల స్కూళ్ల పేర్లను ప్రస్తావించే పరిస్థితి తీసుకురావొద్దంటూ హెచ్చరించారు.పాఠశాలలు డీ మెరిట్ విధానాన్ని పాటించాలి : మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడే విద్యార్థుల వివరాలను నేరుగా సంబంధిత పాఠశాలలకు పంపుతామని, వారి ప్రగతి పత్రాల్లో నెగెటివ్ మార్కింగ్ ఇచ్చేలా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కొందరు స్కూల్ బస్సు డ్రైవర్లు డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడుతున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నారులుండే బస్సులకు డ్రైవర్లుగా ఉంటున్న వారి విషయంలో యాజమాన్యాలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా

## ముందుకెళ్తున్నామని స్పష్టీకరణ


- యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ
- డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం 15 వేల మందితో ప్రతిజ్ఞ
- తెలంగాణ విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారన్న సీఎం రేవంత్ రెడ్డి
- గవర్నర్‌తో కలిసి విద్యార్థులకు యంగ్ ఇండియా కిట్లు పంపిణీ చేసిన సీఎం



**హైదరాబాద్ :** పదేళ్లలో విధ్వంసానికి గురైన విద్యారంగాన్ని పాఠశాలలు, కళాశా లలను మాదకద్రవ్య రహితంగా సమూల ప్రక్షాళన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి ప్రభుత్వ, గురుకుల విద్యార్థులకు యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా 15 వేల మంది విద్యార్థులతో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. యంగ్ ఇండియా ఎడ్యుకేషన్? కిట్ల పంపిణీని ప్రశంసించిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ కోసం అందరూ కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.సామూహిక ప్రతిజ్ఞ చేయించిన గవర్నర్ : హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా ప్రతిష్ఠాత్మక పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యార్థులకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ చేశారు. గురుకుల విద్యార్థులకు 22 వస్తువులు, వసతి గృహ విద్యార్థులకు 10 వస్తు వులు, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో కూడిన కిట్లు అంది ంచారు. తీర్చిదిద్దాలనే సమున్నత లక్ష్యంతో గవర్నర్ శివప్రతాప్ శుక్లా 15 వేల మంది విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.డ్రగ్స్ విముక్త తెలంగాణ కోసం అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. విద్యార్థుల అవసరాలు తీర్చేలా యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్స్ ఉన్నాయని తెలిపారు. మంచి పని అందరూ స్వాగతించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు."ప్రధాని స్ఫూర్తితో డ్రగ్స్ కట్టడి కోసం ఒక గవర్నర్‌గా హిమచల్‌ప్రదేశ్‌లో కార్యక్రమాలు చేపట్టాను. ఇక్కడ ముఖ్యమంత్రితో కలిసి డ్రగ్స్ విముక్త తెలంగాణ కోసం అందరి భాగస్వామ్యంతో అన్ని రకాల ప్రయత్నాలు చేస్తాం. ప్రత్యేక విద్యార్థులకు రూ.1505 తో కిట్, గురుకుల విద్యార్థులకు రూ.3 వేలతో కిట్ ఇస్తున్నట్లు చెప్పారు. కిట్‌లో పుస్తకాలు, యూనిఫాం వంటి సామగ్రి ఉన్నాయి. ఇది కేవలం సామగ్రి పంపిణీ కార్యక్రమం కాదు. సమాన అవకాశాలు, ఆత్మవిశ్వాసం, మంచి విద్య అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు, నిబద్ధతకు ఇది నిదర్శనం" – శివప్రతాప్ శుక్లా, గవర్నర్‌విద్యాశాఖను సమూల ప్రక్షాళన చేస్తున్నాం : పదేళ్ల బీఆర్ఎస్? పాలనలో విద్యా శాఖ విధ్వంసమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక సమూల ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధికారులను సత్కరించి, గవర్నర్, సీఎం చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు..

### యువతకు ప్రధాని మోదీ 24 కోట్ల

## ఉద్యోగాలు బాకీ



**సంగారెడ్డి, జూన్19:** సంగారెడ్డి జిల్లాకు బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ తదితర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థలను బీజేపీ ప్రైవేటీకరణ చేస్తుందని ఆయన మండిపడ్డారు. శుక్రవారం సంగారెడ్డిలోని ఐబీ గెస్ట్ హౌస్‌లో జగ్గారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ.. నెహ్రూ పాలనని బ్రేక్ చేశామని బీజేపీ నేతలు సంబరాలు చేస్తున్నారని వ్యంగ్యంగా అన్నారు.రాహుల్ గాంధీ తల్లి, తండ్రి, తాత, నానమ్మ, ముత్తాత దేశం కోసం ఏం చేశారో తాను వివరిస్తానని తెలిపారు. మరి12 ఏళ్ల ప్రధాని మోదీ పాలనలో ఏం చేశారో సమాధానం చెబుతారా అంటూ బీజేపీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల పేరుతో ప్రధాని మోదీ యువతకి 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా 350 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేశామని చెప్పారు. రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాల్సిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

### రాహుల్ పుట్టిన రోజున రైతు డిక్లరేషన్

## బొంద పెట్టిన రేవంత్ సర్కార్



**సిద్దిపేట, జూన్19:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం నాడు రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషం కక్కారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్‌లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. ఆయన జన్మ దినం రోజే ఆ డిక్లరేషన్‌ను తెలంగాణ సీఎం బొందపెట్టారని హరీశ్ రావు విమర్శి ంచారు. ధాన్యం ఏదైనా కనీస మద్దతు ధరతోపాటు బోనస్ కూడా ఇస్తామని నాడు రాహుల్ గాంధీ వరంగల్ వేదికగా ప్రకటించారని గుర్తు చేశారు.కేంద్రం చెప్పిందే కొంటాం.. ఎంత కొనమంటే అంతే కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) నిర్ణయించిన పంటలను మాత్రమే కొంటామంటే ఇక మీరెందుకు అని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. పేపర్ లెస్ కేబినెట్ అన్నారని.. కానీ మీది విశ్వాసం లేని కేబినెట్ అని అభివర్ణించారు. మీది విశ్వాఘాతుక ప్రభుత్వమని రేవంత్ రెడ్డి సర్కారుపై నిప్పులు చెరిగారు.పంట కొనుగోలుపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. తన బాధ్యత నుంచి తప్పించుకుంటుందంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం కొన్నా కొనకపోయినా.. అన్ని పంటలు కొన్నది కేసీఆర్ ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన నిర్ణయం మార్చుకోవాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు.

### సీఎం చంద్రబాబు అధ్యక్షతన 235వ

## ఎస్ఎల్‌బీసీ సమావేశం.



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ఏపీ సచివాలయంలోని 5వ బ్లాక్‌లో ఈరోజు (శుక్రవారం) మధ్యాహ్నం 235వ బ్యాంకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీలో 2026--27 వార్షిక రుణ ప్రణాళికపై బ్యాం కర్లతో సీఎం చంద్రబాబు చర్చించారు. వ్యవసా య రంగం, ఎంఎస్ఎంఈలు , స్వయం సహాయ సంఘాలు, కౌలు రైతులకు అందించిన రుణాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సం దర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో వ్య వసాయ రంగానికి రూ.3,86,249కోట్ల రుణా లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి చంద్ర బాబుకు బ్యాంకర్లు వివరించారు. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.1,17,357కోట్లు, ప్రాధాన్యతా రంగానికి రూ.5,19,693కోట్ల రుణాలు అందించినట్లు వెల్లడించారు. దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో రుణాల పంపిణీ 137 శాతం మేర ఉన్నట్లు సీఎం చంద్రబాబుకు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకర్లకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో ఆర్థిక కార్యకలా పాలు మరింత విస్తరించేలా బ్యాంకర్లు సహకారం అందించాలని ఆయన సూచించారు. కాగా, ఎస్ఎల్‌బీసీ సమావేశానికి సీఎస్ సాయి ప్రసాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ, సీఈవో ఆశిష్ పాండే, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ డైరెక్టర్ నీలమ్ అగ్రవాల్, ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ ఏవో బషీర్, నాబార్డ్ కేవీఎస్ ప్రసాద్, తదితరులు హాజరయ్యారు.

### గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు

## రక్షణశాఖ గ్రీన్ సిగ్నల్


**హైదరాబాద్ :** బాపూఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ అనుమతిని మం జూరు చేసింది. 83 ఎకరాల రక్షణ శాఖకు సంబంధించిన భూముల్లో మూసీ ప్రాజెక్టుకు అనుమతిచ్చింది. గోల్కొండ ఆర్టిలరీ పరిధిలోని రూ.533 కోట్ల విలువైన భూముల బదలాయింపునకు ఓకే చెప్పింది. అయితే మరోచోట రూ.533 కోట్ల విలువైన భూములు ఇవ్వాలని ప్రభుత్వానికి షరతు విధించింది. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, భారత ఆర్మీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజే శారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భూముల బదలాయింపు కీలక మైలు రాయి అని అభివర్ణించారు.ముమ్మరంగా భూసేకరణ ప్రక్రియ : మూసీ, ఈసీ నదుల సంగమ స్థలిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టనుంది. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు అక్కడున్న రక్షణ భూములు ఇవ్వాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్దిరోజుల క్రితం విజ్ఞప్తి చేశారు. మూసీ, ఈసీ నదుల సంగమ స్థలిలో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం చేపడుతున్నామని ఆయనకు వివరించారు. అందుకోసం అక్కడున్న 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కొద్దిరోజుల క్రితం కోరారు.జాతీయ సమైక్యత, గాంధీ విలువలకు సంకేతంగా



చేపడుతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ పరంగా చేయూతనందించాలని విజ్ఞప్తి చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టులో మహాత్ముడి సిద్ధాంతాలను ప్రచారం చేసే విజ్ఞాన కేంద్రం, ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు, శాంతి విగ్రహం, మ్యూజియం నిర్మించనున్నారు. ఇందుకు రక్షణ శాఖ భూములు కూడా అవసరమైనందు వల్ల కేంద్రానికి విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. తాజాగా గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ అనుమతి మంజూరు చేయడంతో పనులు ముందుకు సాగనున్నాయి. మరోవైపు ఈ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రక్రియను అధికారులు ముమ్మరం చేశారు.

## సోమవారం విచారణకు రండి

**- అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు**



పుష్ప–2 ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాట కేసులో సినీ నటుడు అల్లు అర్జున్‌తో పాటు థియేటర్ యాజమాన్యానికి నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. సోమవారం నాడు కోర్టు ముందు వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలంటూ అల్లు అర్జున్‌తో సహా పలువురు నిందితులకు కోర్టు సమన్లు జారీ చేసింది. 2024 డిసెంబర్ 4న బెనిఫిట్ షో కోసం సంధ్య థియేటర్ వద్ద వేలాది మంది అభిమానులు, ప్రేక్షకులు గుమిగూడారు. అదే సమయంలో హీరో అల్లు అర్జున్ స్వయంగా థియేటర్‌కు వస్తున్నారనే సమాచారంతో ఒక్కసారిగా అక్కడ అదుపు తప్పింది. అభి మానులు ఒకే లోపలికి దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతోఘోరమైన తొక్కిసలాట చోటుచేసుకుంది.

### మల్కాజ్‌గిరి రౌడీలకు భయపడొద్దు..

## కార్యకర్తలకు అండగా ఉంటాం




**హైదరాబాద్ :** మల్కాజ్‌గిరి లో రౌడీయిజానికి పాల్పడుతున్న నాయకుడికి బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. శుక్రవారం మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్కాజ్‌గిరిలో ఒకడు నేను గూండాను, రౌడీని అంటున్నాడు. నిన్ను కొట్టే రౌడీలు, గూండాలు మా దగ్గర కూడా చాలా మంది ఉన్నారని స్పష్టం చేశారు.ఏ రౌడీ వచ్చినా భయపడ వద్దని అవసరమైతే తానే అక్కడికి వస్తానని భరోసా ఇచ్చారు. పొరపాటున నాయకులు, కార్యకర్తలపై ఏ చిన్న కేసు పెట్టినా విడిపించుకుంటామని కార్యకర్తల్లో జోష్ నింపారు. అడ్డగోలు మాటలు చెప్పి నోటికొచ్చిన హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, 100 రోజుల్లోనే 420 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి 900 రోజులు అయింది. హామీల అమలు ఇంకెప్పుడు చేస్తారని నిలదీశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

PRGI No: TGBIL/25/A0946

విశాలజ్యోతి — సమగ్ర తెలుగు దినపత్రిక

# యువతకు ఆశాకిరణం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ



● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్, విశాలజ్యోతి:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారి 56వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ నగరం లోని గడియారం చౌరస్తా వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించి 56 ఫీట్ల బర్త్ డే కేకు ను ఆయన అనాద విద్యార్థులతో కలిసి కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. ఈ సందర్భంగా అనాద విద్యార్థులకు కొత్త బట్టలను అందజేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత పన్నెండు సంవత్సరాలుగా దేశంలో కొనసాగుతున్న పాలనలో మధ్యతరగతి ప్రజల జీవితం కష్టాల్లోకి నెట్టబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక పరిస్థితి బలహీనపడిందని, నిరుద్యోగం పెరిగిందని, సామాన్య ప్రజలపై భారం ఎక్కువైందని పేర్కొన్నారు. విదేశీ అప్పులు పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశానికి దిశానిర్దేశం చేసే నాయకుడిగా రాహుల్ గాంధీ గారు ఎదిగారని వారు పేర్కొన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం రాజకీయాలు చేయాలని భావించే అరుదైన నాయకుడు ఆయన అని కొనియాడారు. రెండు సార్లు ప్రధానమంత్రి అయ్యే అవకాశాలు వచ్చినప్పటికీ, వారి వ్యక్తిగత ఆశయాల కంటే పార్టీ మరియు దేశ ప్రయోజనాలను ముందుకు ఉంచారని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా ప్రజల సమస్యలను అర్థం చేసుకునేందుకు ఆయన చేసిన పాదయాత్రలు, పోరాటాలు, ప్రజలతో కలిసిన విధానం ఆయన నాయకత్వానికి నిదర్శనమని తెలిపారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చే ప్రయత్నం చేసిన నాయకుడు రాహుల్ గాంధీ గారేనని అన్నారు. ఈరోజు యువతలో ఆయనపై విశ్వాసం పెరుగుతోందని, ఆయనను భవిష్యత్తులో ప్రధానమంత్రిగా చూడాలని కోట్లాదిమంది భారతీయులు ఆకాంక్షిస్తున్నారని స్పష్టం చేశారు. దేశానికి నూతన దిశను చూపగల నాయకత్వం రాహుల్ గాంధీ గారిదేనని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, పార్టీ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామం నుంచి నగరం వరకు "గడప గడపకు కాంగ్రెస్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగించేందుకు, అలాగే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నగర కార్పొరేటర్లు, మహిళా నాయకులు, గ్రామ అధ్యక్షులు, సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రభుత్వ బడికి పెద్దన్నగా సర్పంచ్ దుబాసి నవీన్



● ప్రతి విద్యార్థికి రూ.5 వేల డిపాజిట్ భరోసా.

**హనుమకొండ, విశాలజ్యోతి:** గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను కాపాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించే దిశగా హనుమకొండ జిల్లా దామెర మండలం లోని దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ దుబాసి నవీన్ తీసుకున్న నిర్ణయం ప్రశంసలు అందుకుంటోంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి పేరుపై రూ.5 వేల చొప్పున డిపాజిట్ చేస్తానని ఆయన ప్రకటించడం, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించడం కోసం ఆయన తీసుకున్న నిర్ణయంపై అధికారులు, మేధావులు,గ్రామ ప్రజలు, ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రభుత్వ బడులు సమాజానికి పునాదులని, గ్రామాభివృద్ధితో పాటు విద్యాభివృద్ధి కూడా అత్యంత ముఖ్యమని భావిస్తున్న సర్పంచ్ దుబాసి నవీన్, ప్రభుత్వ విద్యపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేందుకు ఈ వినూత్న నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారి భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించడమే తన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రైవేట్ విద్యాసంస్థల వైపు మొగ్గు చూపుతున్న పరిస్థితుల్లో, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించేందుకు ఒక ప్రజాప్రతినిధి స్వయంగా ముందుకు రావడం అభినందనీయమని గ్రామస్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం తీసుకున్న ఈ నిర్ణయం, ఇతర గ్రామాలకు సైతం ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుంటే, ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని, గ్రామాల్లో విద్యా వికాసానికి కొత్త దిశ లభిస్తుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ బడిని కాపాడాలనే సంకల్పంతో పెద్దన్నగా సర్పంచ్ దుబాసి నవీన్ తీసుకున్న ఈ నిర్ణయం గ్రామ ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది. సర్పంచ్ దుబాసి నవీన్‌ను ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని ప్రతి ఒక్క గ్రామ సర్పంచ్, తమ గ్రామ పరిధిలోని ప్రభుత్వ బడులను పరిరక్షించే విధంగా, బడిలో చేరే విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించే విధంగా ఇలాంటి వినూత్న ప్రయత్నాలకు కృషి చేస్తారో చూడాలి.

# ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి




● ఆర్ అండ్ ఆర్ ఇరిగేషన్ భూసేకరణ కమిషనర్ కె. శివకుమార్ నాయుడు

● భూసేకరణ పరిహారం చెల్లింపుల పురోగతిపై అధికారులతో సమీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాలజ్యోతి):** జిల్లాలో కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి పెండింగ్ అంశాలను సత్వరమే పరిష్కరించాలని ఆర్ అండ్ ఆర్ ఇర్రిగేషన్ భూసేకరణ కమిషనర్ కె.శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన అశ్వాపురం మండలంలోని సీతమ్మసాగర్ ప్రాజెక్టు, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మొదటి పంప్ హౌస్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం బీజీ కొత్తూరులోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ మొదటి పంప్ హౌస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సీతమ్మసాగర్ బహుళార్ధక ప్రాజెక్టు పులుసుబొంత సింగభూపాలెం ప్రాజెక్టులతో పాటు ఇతర సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పరిహారం చెల్లింపులు అటవీ అనుమతులు సర్వే పనులు కోర్టు కేసుల పురోగతిపై ప్రాజెక్టుల వారీగా సమీక్షించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి భూసేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు న్యాయమైన పరిహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పరిహారం చెల్లింపుల ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఫేజ్--1 కింద 1,522 ఎకరాల భూసేకరణకు గాను మొత్తం అవార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ఫేజ్--2లో 2,365 ఎకరాలకు భూనిర్వాసితులకు పరిహారం చెల్లించినట్లు పేర్కొన్నారు. ఫేజ్--3లో 1,621 ఎకరాలకు గాను 1,350 ఎకరాలకు అవార్డులు జారీ చేయగా, 903 ఎకరాలకు పరిహారం చెల్లించి భూములను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూములకు సంబంధించి ప్రభుత్వ నిధులు అందిన వెంటనే పరిహారం చెల్లింపులు పూర్తి చేస్తామని చెప్పారు. డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీలు--1, 2, 6లకు సంబంధించిన భూసేకరణ పనులు పురోగతిలో ఉన్నట్లు వివరించారు. అలాగే సీతమ్మసాగర్ బహుళార్ధక ప్రాజెక్టు పులుసుబొంత సింగభూపాలెం ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పురోగతిని కమిషనర్‌కు వివరించారు. భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎస్‌డీఎల్‌సీలు రవీంద్రనాథ్, వెంకట్రావు, మండల తహసీల్దార్లు, భూసేకరణ విభాగ అధికారులు రమేష్, యాసీన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



● కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు.

**పెద్దపల్లి జిల్లా, విశాలజ్యోతి:** జూలపల్లి మండలం కొనరావుపేట గ్రామానికి చెందిన బిజెపి మండల మాజీ అధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ కసుకుంట్ల రవీందర్ రెడ్డి, నల్ల రాం రెడ్డి, ఆవుల సంతోష్ (వార్డు మెంబర్), దాడి గట్టు (వార్డు మెంబర్), మల్లరాపు రవీందర్ (వార్డు మెంబర్), మల్లారపు సాయి కిషోర్ (వార్డు మెంబర్), రాజారాం రెడ్డి, కాసుకుంట్ల జైపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, తిరుమల రెడ్డి, అనిల్ రెడ్డి, సతీష్ రెడ్డి, సుధీర్ రెడ్డి, తిరుపతి, లింగారెడ్డి, విష్ణు, శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, రవి,తిరుపతి, సురేష్, చంద్రయ్య, సతీష్, ఉప్పల రవి, గోపాల్ రెడ్డి, సత్తయ్య, మల్లేశం, రాజేశం, రాజు, సాయి కుమార్, అంజయ్య, దుర్గయ్య, చుక్కయ్య, మల్లేష్, శంకరయ్య మరియు 70 మందికి పైగా ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గారు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల దీక్ష



**కరీంనగర్, విశాలజ్యోతి:** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మున్సిపల్ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి. ఈ శిబిరాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి సందర్శించి మద్దతు తెలిపారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లు లేదా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22న (సోమవారం) కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించనున్నట్లు యూనియన్ అధ్యక్షులు ఎండీ అజ్జు, ప్రధాన కార్యదర్శి బోరగాల కుమార్ (రాజు) వెల్లడించారు. ఈ దీక్షల్లో ఉపాధ్యక్షులు సరోజన, అన్నపూర్ణ, కోశాధికారి సులోచన, కార్మికులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు, యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం



● బి ఆర్ ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, విశాలజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంపై పూర్తిగా చేతులెత్తేసిందని బీఆర్ఎస్ సీనియర్ నేత టి. హరీష్ రావు విమర్శించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో స్పష్టత లేకుండా రైతులను అయోమయంలోకి నెడుతోందని ఆరోపించారు. ప్రభుత్వం రైతులకు వరి వేయొద్దని సూచిస్తోందని, అయితే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తే వాటిని కొనుగోలు చేస్తామని హామీ ఇస్తుందా అని ప్రశ్నించారు. రైతులకు మార్కెట్ భరోసా కల్పించకుండా పంటల మార్పుపై సూచనలు చేయడం సరికాదన్నారు. యూరియా సరఫరాలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడుతున్నారని హరీష్‌రావు ఆరోపించారు. అలాగే రైతులకు ప్రకటించిన బోనస్ కూడా బోగస్‌గా మారిపోయిందని విమర్శించారు. రైతుబంధు పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం రాజకీయ డ్రామాలు చేస్తున్నారని హరీష్‌రావు ఆరోపించారు. సిద్దిపేటలో రైతుబంధు పథకంపై ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసిందా అని ప్రశ్నించారు. రైతు బీమా పథకం ఆగలేదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు. రైతు సంక్షేమంపై ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు, అమలు మధ్య భారీ వ్యత్యాసం ఉందని హరీష్‌రావు విమర్శించారు. కాగా, ఈ వ్యాఖ్యలపై అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి స్పందన రావాల్సి ఉంది.

# వికారాబాద్ జిల్లా టీఆర్పీ అధ్యక్షులుగా మహమ్మద్ గౌస్ పాషా



● నియామక పత్రాన్ని అందజేసిన పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్, విశాలజ్యోతి:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా మరియు పరిగి నియోజకవర్గం ఇంచార్జిగా మహమ్మద్ గౌస్ పాషా గారిని నియమించడం జరిగింది. ఈ నియామకాన్ని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి బంధారపు నర్సయ్య గౌడ్ గారు చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు మహమ్మద్ గౌస్ పాషా గారికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లన్న గారు మాట్లాడుతూ, రాష్ట్రంలో మైనారిటీలకు సరైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మైనారిటీల హక్కుల సాధనలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, వారికి సముచిత స్థానం కల్పించడమే పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు.

అలాగే మహమ్మద్ గౌస్ పాషా గారు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న గారికి, అలాగే పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని, వికారాబాద్ జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదెలు యాదవ్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు మున్నూరు జై పాల్ రెడ్డి,స్టేట్ ఆఫీస్ కో ఆర్డినేటర్ లింగం యాదవ్ పాల్గొన్నారు.

# 87 కోట్ల విలువైన రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



● పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, విశాలజ్యోతి:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రాహీంపట్నం నియోజకవర్గాల్లో కేంద్ర రహదారి నిధి ద్వారా చేపట్టిన సుమారు రూ.87 కోట్ల విలువైన రోడ్ల అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో కలిసి శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు మంత్రులకు ఘన స్వాగతం పలికారు. కందుకూరు మండలం లేమూరు గ్రామంలో రూ. 38 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 14 కిలోమీటర్ల డబుల్ లేన్ రహదారి నిర్మాణ పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ రహదారి లేమూరు నుంచి శ్రీశైలం జాతీయ రహదారి వరకు తిమ్మాపూర్, అగర్మియాగూడ మీదుగా నిర్మించబడనుంది. అలాగే బేగంపేట గ్రామంలో రూ.17 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 6.2 కిలోమీటర్ల డబుల్ లేన్ రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ రహదారి బేగంపేట నుంచి ఎలిమినేడు వరకు మాదాపూర్ మీదుగా అభివృద్ధి చేయబడనుంది.

అనంతరం తిమ్మాపూర్ గ్రామంలో రూ.3 0 కోట్ల వ్యయంతో నిర్మించిన 22 కిలోమీటర్ల రహదారిని మంత్రులు ప్రారంభించారు. ఈ రహదారి ఆర్‌సీఐ గేట్ నుంచి మీర్‌ఖాన్‌పేట్ వరకు రావిర్యాల, కొంగరకలాన్, తిమ్మాపూర్, మా దాపూర్, గుమ్మడవల్లి, ఆకుల మైలారం గ్రామాల మీదుగా విస్తరించింది. ఈ రోడ్ల అభివృద్ధి పనుల ద్వారా మహేశ్వరం, ఇబ్రాహీంపట్నం నియోజకవర్గాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అనుసంధానం బలోపేతం కానుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల ప్రయాణ సౌలభ్యం, ప్రాంతీయ అభివృద్ధే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం త్వరగా అందించండి




● ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**హైదరాబాద్, విశాలజ్యోతి:** హైదరాబాద్ సెక్రటేరియట్ లోని ముఖ్యమంత్రి సహాయనిధి విభాగాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు సందర్శించారు. తమ నియోజకవర్గమైన అశ్వారావుపేట పరిధిలోని ఐదు మండలాలకు చెందిన అనారోగ్య బాధితులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బిల్లులను ఆర్థిక సహాయం కోసం సంబంధిత అధికారులకు అందజేశారు. మొత్తం 210 మందికి సంబంధించిన బిల్లులను అందజేసి బాధిత కుటుంబాలకు త్వరితగతిన ఆర్థిక సహాయం మంజూరు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పేద మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేయటమే కాకుండా ఎల్వోసి రూపంలో అత్యవసర సమయంలో ఖరీదైన సర్జరీలు కూడ ఉచితంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.

### బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కుందూరు
## జైవీర్‌రెడ్డి ఆర్థిక సాయం



**నిడమనూరు, జూన్ 19 :** నిడమనూరు మండలంలోని బంటువారి గూడెంలో అగ్నిప్రమాదంలో పూరి గుడిసె కోల్పోయిన కటికర్ల తిరుపతమ్మ కుటుంబాన్ని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పరామర్శించారు. శుక్రవారం సాయంత్రం దగ్ధమైన పురుగు గుడిసెను పరిశీలించి రూ. 25 వేలు ఆర్థిక సాయం అందించారు. ప్రత్యేక కోటా కింద ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని, అదేవిధంగా ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సాయాన్ని త్వరగా అందేలా చూడాలని తాసీల్దార్ జంగాల కృష్ణయ్యకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, నాయకులు యడవల్లి వల్లబ్ రెడ్డి, ముంగి శివమారయ్య, నర్సింగ్ విజయ్ కుమార్, నందికొండ మట్టారెడ్డి, సర్పంచ్ గుండెబోయిన పూజ రాజు, మెరుగు శ్రీనివాస్, గుండెబోయిన శివ, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### రేపు బీఆర్‌ఎస్ మునుగోడు నియోజకవర్గ
## కార్యకర్తల సమావేశం



**చండూరు, జూన్ 19 :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం అత్యంత కీలకమైన నేపథ్యంలో శనివారం నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జీలు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తల అవగాహన కోసం శనివారం ఉదయం 10 గంటలకు మునుగోడు మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు కావడం, తప్పులు సవరించడం, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు–చేర్పులు, అర్హులైన ఓటర్లను తొలగించకుండా లాంటి వాటికోసం బీఆర్ఎస్ పార్టీ తరపున చేపట్టాల్సిన కార్యాచరణపై సమగ్ర అవగాహన కల్పించడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, RS ప్రవీణ్ కుమార్, సూర్యాపేట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ వెంకట్ నారాయణ గౌడ్, పాల్వాయి స్రవంతి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. కావున మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామ శాఖ అధ్యక్షుడు, ప్రతి బూత్ ఇన్‌చార్జ్, ప్రతి కార్యకర్త ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరై తమ తమ గ్రామాలు, బూత్‌ల పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన అవగాహన పొందాలని ఆయన పేర్కొన్నారు.

### విద్యతోనే ఉజ్వల భవిష్యత్.. పిల్లలను విధిగా పాఠశాలలకు పంపించాలి




**నార్నూర్ :** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సర్పంచ్ మడవి తానాజీ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం లోకారి బి గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాలలో అక్షర అభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు, తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఫ్రీ ప్రైమరీ పాఠశాలలో పిల్లలను చేర్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను బాధ్యతగా పాఠశాలకు పంపించాలన్నారు. పిల్లలు చదువుతోనే భవిష్యత్తులో ప్రయోజకులుగా ఎదుగుతారని తెలిపారు.

అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మొక్కలను సంరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద్, ఉప సర్పంచ్ సత్యపాల్, ప్రధానోపాధ్యాయుడు జాకు, పాఠశాల చైర్మన్ రత్నమాల, వార్డ్ సభ్యులు జ్యోతి రామ్, అంగన్‌వాడీ టీచర్ జయశ్రీ, పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

### ఢిల్లీలో మహిళా పోలీస్ స్టేషన్ ప్రారంభం..
## సిబ్బంది అంతా మహిళలే



ఢిల్లీలో మొదటి మహిళా పోలీస్ స్టేషన్ ప్రారంభమైంది. నార్త్ ఢిల్లీలోని సుబ్జి మండి ఏరియాలో ఏర్పాటు చేసిన ఈ మహిళా పోలీస్ స్టేషన్ ను లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సందూ, ఢిల్లీ పోలీస్ కమిషనర్ సతీష్ గోల్చా శుక్రవారం ప్రారంభించారు. పూర్తిగా మహిళా పోలీసులు, సిబ్బందితోనే నడవడం ఈ పోలీస్ స్టేషన్ ప్రత్యేకత. పోలీస్ స్టేషన్ ప్రారంభించిన సందర్భంగా ఎల్జీ తరంజిత్ సింగ్ మాట్లాడుతూ.. మహిళలు ఫిర్యాదు చేసేందుకు, సహాయం కోరేందుకు ఈ ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్ ఉపయోగపడుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఢిల్లీ పరిధిలోని ఇతర జిల్లాల్లో కూడా ఇలాంటి మహిళా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దీనిపై పోలీసు అధికారులు స్పందించారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు, వారి సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టేందుకు మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. గృహహింస, లైంగిక వేధింపులు, నిఘా, దాడులు సహా మహిళలపై జరుగుతున్న అనేక నేరాలపై దృష్టి పెట్టేందుకు మంచి అవకాశం దొరుకుతుందన్నారు. నేరాల్ని అడ్డుకోవడం, విచారణ, పరిష్కారం వంటి అంశాలకు ప్రాధాన్యమిస్తామన్నారు. బాధితుల కోణంలో పని చేస్తామన్నారు. కేసు విచారణ జరిపే పోలీసుల దగ్గరి నుంచి సపోర్టింగ్ స్టాఫ్ వరకు మొత్తం మంది మహిళలే ఉండటం ఈ పోలీస్ స్టేషన్ ప్రత్యేకత. అధికారి స్థాయి నుంచి కింది స్థాయి వరకు సిబ్బంది అందరూ మహిళలే. ఇదే సమయంలో జనం సమస్యలు వినేందుకోసం 'జన్ సున్‌వాయి' కార్యక్రమాన్ని కూడా ఎల్జీ తరంజిత్ సింగ్ ప్రారంభించారు. ఢిల్లీ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు, వారికి సులభంగా పోలీసులు అందుబాటులో ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఇక్కడ సీనియర్ ఉన్నతాధికారులు అందుబాటులో ఉండి సమస్యల్ని త్వరగా పరిష్కరిస్తారని చెప్పారు. పోలీసింగ్ కంటే, కౌన్సెలింగ్, అవేర్‌నెస్ కల్పించడమే తమ ఉద్దేశ్యమన్నారు.

## ఎల్లుండే నీట్ పరీక్ష.. శనివారం దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్ నిర్వహించనున్న ఎన్‌టీయే




దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష నిర్వహణ విషయంలో ఉత్కంఠ కొనసాగుతోంది. గత నెలలో జరిగిన పరీక్ష పేపర్ లీకవడం, దీనిపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తం కావడం, రాజకీయంగా విమర్శలు, కొందరు విద్యార్థుల ఆత్మహత్యల నేపథ్యంలో నీట్ రీ ఎగ్జామ్‌కు ప్రాధాన్యం ఏర్పడింది. ఈసారి పేపర్ లీక్ కాకుండా పరీక్ష నిర్వహణా సంస్థ అయిన ఎన్‌టీయే (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. భారత సైనిక విభాగం కూడా పరీక్ష నిర్వహణలో పాలుపంచుకుంటుండటం విశేషం. ఆదివారం, జూన్ 21న దేశవ్యాప్తంగా నీట్ యూజీ రీ ఎగ్జామ్ జరగనుంది. ఈ నేపథ్యంలో పరీక్షకు ఒక రోజు ముందు.. అంటే శనివారం దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్ నిర్వహించేందుకు సిద్ధమైంది ఎన్‌టీయే. పరీక్ష ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహించనుంది. శనివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం వరకు పరీక్షా కేంద్రాల వద్ద మాక్ డ్రిల్ కొనసాగనుంది. పరీక్ష కోసం సంసిద్ధత, సమన్వయం, భద్రతా చర్యలు, పరీక్ష జరిగే విధానం వంటి అంశాలపై మాక్‌డ్రిల్ ఉంటుంది. దేశవ్యాప్తంగా 5,000కుపైగా పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్న మాక్‌డ్రిల్‌లో 2.5 లక్షల మంది భద్రతా సిబ్బంది పాల్గొనబోతున్నారు. ఇప్పటికే పరీక్షా పత్రాలు, బుక్‌లెట్స్ అన్నింటినీ కేంద్ర పారామిలిటరీ బలగాలతో వివిధ విభాగాల భద్రతా సిబ్బంది ఆధీనంలో ఉంచారు. పరీక్ష సమయంలో మూడంచెల భద్రత ఉంటుంది. సీసీటీవీ కెమెరాలు, లక్షల మంది భద్రతా సిబ్బంది మధ్య నీట్ పరీక్ష జరగనుంది. పరీక్షకు సంబంధించి అభ్యర్థులకు ఇప్పటికే హాల్ టిక్కెట్లు అందగా, ఇప్పుడు వాట్సాప్ ద్వారా కూడా తగిన సూచనలతో సమాచారం అందిస్తోంది ఎన్‌టీయే. పరీక్షల సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని మెడికల్ కాలేజీలు, వైద్య విద్యా సంస్థల వద్ద హై అలర్ట్ ప్రకటించారు. పారదర్శకంగా పరీక్ష నిర్వహించాలని ప్రయత్నిస్తున్నారు. దీనిలో భాగంగా టెలిగ్రామ్ యాప్‌ను కేంద్రం ఇప్పటికే నిషేధించిన సంగతి తెలిసిందే.

మరోవైపు.. నీట్ పేపర్ లీకైందంటూ జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని ఎన్‌టీయే సూచించింది.

## 'విత్తన అమ్మకాలపై ప్రత్యేక నిఘా'



**కారేపల్లి, జూన్ 19 :** నకిలీ విత్తనాలు అరికట్టడం కోసం పోలీస్, వ్యవసాయ శాఖ సంయుక్త అధికారులతో ప్రభుత్వ ఏర్పాటు చేసిన మండల టాస్క్ ఫోర్స్ టీం శుక్రవారం కారేపల్లి మండలంలోని వివిధ విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. కారేపల్లి ఎస్ఐ బైరు గోపి, ఏఓ బట్టు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో విత్తన దుకాణాలను తనిఖీ చేసి విత్తనాల శాంపిల్స్ సేకరించారు. విత్తన స్టాక్‌ను, స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్ లను వారు పరిశీలించారు. తగిన పత్రాలు లేకుండా విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని టాస్క్ ఫోర్స్ అధికారులు విత్తన దుకాణదారులను ఆదేశించారు. గ్రామాలలో తిరుగుతూ విత్తనాలు అమ్మేవారి వివరాలు పోలీస్ శాఖకు తెలియజేయాలని, వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# జనగామ జిల్లా నుంచి టీఆర్పీలో భారీ చేరికలు



● కండువా కప్పి ఆహ్వానించిన పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.

**హైదరాబాద్, విశాలజ్యోతి:** తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీలో జనగామ జిల్లా నుంచి భారీగా చేరికలు జరిగాయి. జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం ఆధ్వర్యంలో పలువురు నాయకులు, యువకులు మరియు సామాజిక కార్యకర్తలు పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి తీన్మార్ మల్లన్న పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణలో సామాజిక న్యాయం మరియు రాజకీయ సమానత్వం కోసం జరుగుతున్న ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. జనగామ జిల్లాలో పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేస్తాం అని అన్నారు. జనగామ జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం మాట్లాడుతూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆశయాలు ప్రజల్లోకి వేగంగా వ్యాప్తి చెందుతున్నాయని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు నిజమైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే పార్టీ వైపు ప్రజలు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు, యువత అందరూ కలిసి సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి బహుజన రాజ్యాధికార సాధనకు బాటలు వేస్తామని స్పష్టం చేశారు. జూలై 5 భువనగిరి రాజ్యాధికార సమరభేరిని విజయవంతం చేయాలి. రాబోయే జూలై 5న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న "రాజ్యాధికార సమరభేరి" భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తీన్మార్ మల్లన్న గారు పిలుపునిచ్చారు. జనగామ జిల్లా నుంచి భారీ సంఖ్యలో యువత, విద్యార్థులు, మహిళలు, రైతులు, కార్మిక ప్రజలు సభకు తరలిరావాలని కోరారు. భువనగిరి సభ విజయవంతం కావడం ద్వారా తెలంగాణలో రాజకీయ సమీకరణలు మారి బీసీ వాదం మరింత బలపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదెలు యాదవ్ తో పాటు జనగామ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీలో ప్రభుత్వం విఫలమైంది




● హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా
● అర్హులైన పేదలందరికీ పట్టాలు ఇవ్వాలి
● సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్

**హనుమకొండ జిల్లా, విశాలజ్యోతి:** హనుమకొండ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాకు వామపక్షాల నాయకులు, పెద్ద సంఖ్యలో పేద ప్రజలు, మహిళలు తరలివచ్చారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు హాజరై మాట్లాడుతూ భూపోరాటాల ద్వారా ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకుని దశాబ్దాలుగా నివాసముంటున్న, నిరుపేదలైన ప్రజలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. ఒకవైపు పేదలకు గూడు లేక ఇబ్బంది పడుతుంటే, మరోవైపు విలువైన ప్రభుత్వ భూములు ల్యాండ్ మాఫియా పరం అవుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి హనుమకొండ జిల్లాలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయాలని, లేనిపక్షంలో వామపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్లస్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సిపిఎం జిల్లా నాయకులు ఎం. చుక్కయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, జి.ప్రభాకర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, జక్కు రాజు గౌడ్, నేదునూరి రాజమౌళి, వేల్పుల సారంగపాణి, బత్తిని సదానందం, రాసమల్ల దీన, సిపిఎం జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, వీరన్న, మంద సంపత్, గొడుగు వెంకట్ వందలాది మంది నిరుపేద గుడిసె వాసులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసిన అభిషేక్ బెనర్జీ.. టీఎంసీ రెబల్ ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని వినతి



పశ్చిమ బెంగాల్‌కు చెందిన టీఎంసీ పార్టీలో రాజకీయ సందిగ్ధత ఇంకా కొనసాగుతోంది. ఇప్పటికే ఎమ్మెల్యేల తిరుగుబాటు విషయంలో అసెంబ్లీలో మమతా బెనర్జీకి వ్యతిరేక నిర్ణయం వెలువడింది. రెబల్ ఎమ్మెల్యేనే అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా గుర్తిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు టీఎంసీ రెబల్ ఎంపీల వ్యవహారంలో ఉత్కంఠ కొనసాగుతోంది. టీఎంసీకి చెందిన దాదాపు 20 మంది ఎంపీలు రెబల్స్‌గా మారిన సంగతి తెలిసిందే. వీరంతా తమను ఎన్‌సీపీఐలో విలీనం చేయాలని కోరుతున్నారు. ఈ మేరకు రెబల్ ఎంపీలు స్పీకర్‌కు ఇటీవలే లేఖ ఇచ్చారు. ఇప్పుడు ఈ అంశంపై స్పందన తెలుసుకునేందుకు స్పీకర్ టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీని పిలిపించారు. శుక్రవారం అభిషేక్ బెనర్జీ.. స్పీకర్‌ను కలిశారు. తిరుగుబాటు చేసిన ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని ఆయన స్పీకర్‌ను కోరారు. ఎంపీల విలీనాన్ని ఆయన వ్యతిరేకించారు. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఎంపీలపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాజ్యాంగాన్ని అనుసరించి రెబల్ ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని, విలీన ప్రతిపాదనను తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి అభిషేక్ బెనర్జీతోపాటు టీఎంసీ ఎంపీలు మహువా మొయిత్రా, సౌగతా రాయ్, డెరెక్ ఒబ్రియెన్ పాల్గొన్నారు. అభిషేక్ బెనర్జీ అభిప్రాయం తెలుసుకున్న తర్వాత ఎంపీల విలీనం లేదా అనర్హత వేటు అంశాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

ఇటీవలి అసెంబ్లీ ఫలితాల అనంతరం టీఎంసీ రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యేలు పార్టీపై తిరుగుబాటు చేయగా, ఎంపీలు కూడా రెబల్స్‌గా మారి వేరే పార్టీలో విలీనం చేయాలని కోరుతున్నారు.

విలీనం జరిగితే టీఎంసీకి భారీ ఎదురుదెబ్బ తప్పదు.

ఈ అంశంపై స్పీకర్‌తో మీటింగ్ తర్వాత అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ.. రెబల్ ఎంపీల చర్యలు పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉన్నాయని, వారు స్వచ్ఛందంగా టీఎంసీ సభ్యత్వాన్ని వదులుకోవడానికి సిద్ధపడ్డారని చెప్పారు. అందువల్ల పార్టీ ద్వారా వారికి వచ్చిన ఎంపీ పదవుల్ని కూడా రద్దు చేయాలని కోరారు.

ఈ విషయంలో స్పీకర్ తమకు అనుకూలంగా నిర్ణయం తీసుకు ఒంటారని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

స్పీకర్ నిర్ణయంపై ఎంపీల భవిష్యత్, టీఎంసీ భవిష్యత్ ఆధారపడి ఉంది.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సర్వే ల్యాండ్ రికార్డు డిప్యూటీ ఇన్స్పెక్టర్

**నల్గొండ :** కుటుంబ సభ్యులకు చెందిన భూములకు సంబంధించి సర్వే నివేదికను జారీ చేసేందుకు లంచం తీసుకున్న నల్గొండ ఆర్డీవో కార్యాలయ సర్వే ల్యాండ్ రికార్డు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. తల్లి, అత్తకు చెందిన భూముల సర్వే రికార్డు కోసం ఫిర్యాదుదారుడు డిప్యూటీ ఇన్స్పెక్టర్ జి పవన్ కుమార్‌ను సంప్రదించగా రూ.35 వేలు లంచంగా డిమాండ్ చేశాడు.ఇందులో భాగంగా మొదటి విడుతలో రూ.20 వేలు చెల్లించిన బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా శుక్రవారం కలెక్టరేట్ వద్ద మిగతా రూ. 15 వేలు అందజేశాడు. అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు వెంటనే అతన్ని పట్టుకున్నారు. అతడిపై కేసు నమోదుచేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు.



### కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా కావడం ఖాయం

## మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్



**నారాయణపేట :** రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం, కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టడం ఖామమని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా కొడంగల్ రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో కొడంగల్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు , సర్‌పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, కొప్పుల మహేష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జెండాను మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ఎగురవేసి కార్యకర్త లనుద్దేశించి మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఓటర్ల సవరణ జాబితా తయారి కార్యక్రమంలో ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త భాగస్వాములు కావాలని సూచించారు . దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీలలో బీఆర్ఎస్ ఒకటిగా నిలిచిందని తెలిపారు. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ నాయకత్వంలో ప్రతి జిల్లాలో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేయడంతో పాటు ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మించారని గుర్తుచేశారు.భూమి ఉన్నంత వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజలతో కలిసి ఉంటుందని పేర్కొన్నారు. అభివృద్ధితో పాటు కార్యకర్తల సంక్షేమం, గౌరవం కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు.

రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్ల పెంపు, బీసీ వర్గాలకు ఇచ్చిన హామీలు, గొల్ల కురుమల అభివృద్ధి పథకాల అమలుపై ప్రశ్న లు లేవనెత్తారు. రైతులు, మహిళలు, బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వం సమర్థవం తంగా పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలన్నారు. స్వం త జిల్లాకు అధిక నిధులు కేటాయించి అభి వృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ కార్య కర్తలపై వేధింపులు, అక్రమ కేసులను ఆపి, అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. కార్య కర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**జగిత్యాల :** జగిత్యాల పట్టణంలోని పురాతన పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ దీ. శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని ఝఎ పరిశీలించి, భోజన నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, రుచిపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం సక్రమంగా, సమయానికి అందుతున్నదా అనే అంశాన్ని కూడా పరిశీలించారు డైట్ మెను, వంటగది పరిశుభ్రత, నీటి వినియోగం, నిల్వ, కిచెన్ షెడ్‌ను ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని ఆదేశించారు. పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్ట్యా పోషకాహారం సమృద్ధిగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఖచ్చితంగా అమలు చేసి, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి కె. రాము, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు సమస్యలు విన్నవించిన స్వచ్ఛ ఆటో రిక్షా టిప్పర్ కార్మికులు

**హైదరాబాద్ :** నగర పారిశుధ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికుల సమస్యలను ప్రభుత్వానికి విన్నవించాలని యూనియన్ ప్రతినిధులు నందినగర్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు వినతి పత్రం అందజేశారు. తమ ఆందోళనలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఆటో కార్మికులకు అధికారిక గుర్తింపు ఇవ్వాలని, కార్మికులకు కార్పొరేట్ గౌరవంతో పాటు ప్రతి కార్మికునికి జీవిత బీమా, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో మహిళా కార్మికులకు కనీస వసతులు, వాష్‌రూమ్స్, టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యార్డు యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త



ఇంటి చెత్త సేకరణ జీవో, బల్క్ గార్బేజ్ జీవోలను వెంటనే రద్దు చేయాలని కోరారు. కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని కోరారు.

# రైతాంగాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్

## భేషరతుగా క్షమాపణ చెప్పాలి హరీష్ రావు

**సిద్దిపేట :** కేంద్రం ఆదేశాల మేరకే పంటలను కొనుగోలు చేస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని, వెంటనే రైతాంగానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. సిద్దిపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్ సర్కార్ రైతాంగం పట్ల అవలంభిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు.కేంద్రం పంటలను ఎంత కొనమంటే అంతే కొనుగోలు చేస్తాం.. ఏ పంట కొనుగోలు చేయమంటే అదే పంట కొనుగోలు చేస్తామని కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించారు. కేంద్రం కొనుగోలు చేయకుంటే ఇక ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.వరంగల్‌లో రైతు డిక్లరేషన్ పేరిట రాహుల్ గాంధీ రైతులకు బోనస్ కల్పిస్తామని, ఎంత పంట పండిస్తే అంత పంటను కొనుగోలు చేస్తామని ప్రకటించి నేడు చేతులెత్తేయడం శోచనీయమని అన్నారు. రాహుల్ గాంధీ జన్మదినం రోజున రేవంత్



రెడ్డి రైతు డిక్లరేషన్‌ను బోంద పెట్టాడని విమర్శించారు. రైతులకుబోనస్ లేదు. అన్ని పంటలకు మద్దతు ధరకు కొనదు. కేంద్రం ఏ పంటను కొనమంటే అదే పంటను కొంటం. ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కేంద్రం మక్కలు, జొన్నలు కొనుగోలు చేయదని అటువంటప్పుడు మక్కలు, జొన్నలు కొనలేమని చేతులెత్తేస్తుందని విమర్శించారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ భేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అన్ని పంటలను కొనుగోలు చేశారని , రైతుకు మద్దతు కల్పించారని వెల్లడించారు.

# ఆర్‌సిహెచ్‌పి, రుద్రంపూర్ రైల్వే సైడింగ్‌లలో బొగ్గు రవాణా ఏర్పాట్ల పరిశీలన



**రుద్రంపూర్, జూన్ 19 :** కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సిహెచ్‌పి రుద్రంపూర్ రైల్వే సైడింగ్‌లను శుక్రవారం కోల్ మూవ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.వెంకన్న సందర్శించి బొగ్గు రవాణా ఏర్పాట్లను పరిశీలించారు. సందర్శనలో భాగంగా ఆయన బొగ్గు లోడింగ్, రవాణా సదుపాయాలు, మౌలిక వసతులు, నిర్వహణ విధానాలను పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. బొగ్గు రవాణా ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేలా అవసరమైన సూచనలు చేశారు. అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ ప్రాంగణంలో నిర్మించనున్న ఆలయానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి. వెంకన్న మాట్లాడుతూ, కార్యాలయ ప్రాంగణంలో ఆలయ నిర్మాణానికి చేపట్టిన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉద్యోగుల్లో సానుకూల ఆలోచనలను పెంపొందించడమే కాకుండా ప్రశాంతమైన కార్యాలయ వాతావరణం ఏర్పడేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. నిర్మించనున్న ఆలయం ఉద్యోగులు, కార్మికులకు ఆధ్యాత్మిక చైతన్యాన్ని అందించి వారి మనోధైర్యాన్ని పెంపొందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, ఎస్.ఓ. టు జీఎం ఎం. గోవిందరావు, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, ఏజీఎం (ఫైనాన్స్) బీభత్స, ఇన్‌చార్జ్ (హెచ్‌వోడీ) సివిల్ కె. రాజారాం, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ బి. తౌర్య, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ కె. శ్రీనివాస్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ సాగర్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ సౌజన్యతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎలిగేడు పోలీస్ స్టేషన్ సమీపంలో అగ్ని ప్రమాదం

**ఎలిగేడు :** ఎలిగేడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వెనకాల వైపు ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలు తెగి ఇనుప ఫెన్సింగ్ పై పడి శుక్రవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పోలీస్ స్టేషన్ కు అతి సమీపంలో ఉన్న న్యాతరి శంకరయ్యకు చెందిన పశువుల కొట్టం, గడ్డివాముకు మంటలు వ్యాపించాయి. పోలీస్ స్టేషన్‌లో ఉన్న ఎస్ఐ మధుకర్ తన సిబ్బందిని అప్రమత్తం చేసి మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించారు.మంటలు అదుపు కాకపోవడంతో సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావుకు స్థానిక ఎస్సై సమాచారం అందించడంతో సీఐ తక్షణమే స్పందించి హుటాహుటిన జూలపల్లి ఎస్సై మల్లేష్, సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్, అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో సహా సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చుట్టుపక్కల ఇండ్ల, వాహనాలకు నిప్పు అంటుకోకుండా పోలీసులు అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలకు తెగించి భారీ ఎత్తున ఎగసిపడుతున్న మంటలను ఆర్పి వేయడం చూసిన గ్రామస్తులు పోలీస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.




### ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న యువకుడిపై 'పాకిస్థానీ' ముద్ర

#### హైదరాబాద్ సొసైటీ గొడవలో నిలదీసిన బాధితుడు



**హైదరాబాద్:** హైదరాబాద్ కాప్రాలోని జనప్రియ లేక్ ఫ్రంట్ సొసైటీలో నివాసితులకు, మేనేజింగ్ కమిటీ సభ్యులకు మధ్య జరిగిన ఒక తీవ్రమైన వాగ్వాదం స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోల ప్రకారం.. ఈ గొడవ జరుగుతున్న సమయంలో ఒక యువకుడిని ఉద్దేశించి అక్కడి వారు 'పాకిస్థానీ' అని పిలవడంతో వివాదం ఒక్కసారిగా ముదిరింది. దీనిపై సదరు యువకుడు తీవ్రంగా స్పందిస్తూ, "నన్ను పాకిస్థానీ అని ఎలా అంటారు మా తాతగారు ఇండియన్ ఆర్మీలో సుబేదార్‌గా దేశానికి సేవలు అందించారు" అని ఎమోషనల్ అవుతూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. పెద్ద సంఖ్యలో నివాసితులు, చూసేవారు ఉన్న సమయంలోనే ఈ వాగ్వాదం తీవ్రస్థాయికి చేరింది. ఈ గొడవ జరుగుతున్న సమయంలోనే అక్కడ పోలీసు సిబ్బంది కూడా ఉన్నట్లు వీడియోలలో స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఈ వివాదానికి గల ఖచ్చితమైన కారణం ఇంకా అధికారికంగా తెలియరా లేదు. గొడవల సమయంలో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడంపై సొసైటీ నివాసితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి ఎలాంటి భౌతిక దాడులు జరిగి నట్లు నివేదికలు లేవు, పోలీసులు మరియు అధికారులు ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలిస్తున్నారు.

# రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్న లారీ పట్టివేత




**బూర్గంపహాడ్, జూన్ 19 :** రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్న లారీని బూర్గంపహాడ్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. దీనికి సంబంధించి ఎస్ఐ మేడా ప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బూర్గంపహాడ్ మార్కెట్ యార్డు సమీపంలో సాధారణ తనిఖీలు చేపడుతుండగా లారీ అనుమానాస్పదంగా కనిపించడంతో ఆపి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జగ్గయ్యపేట నుండి చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి ఈ రేషన్ బియ్యం తరలిస్తున్నట్లుగా గుర్తించి సుమారు 28 టన్నుల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని లారీని సీజ్ చేసి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### భార్య పై అనుమానంతో మూడునెలల బాబును హత్యచేసిన తండ్రి


# నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దారుణ ఘటన

**వినాయక నగర్, జూన్ 19 :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఓ హృదయ విధారకమైన ఘటన శుక్రవారం వెలుగు చూసింది. భార్యపై అనుమానం పెంచుకున్న ఓ కసాయి భర్త తమకు పుట్టిన బాబును ఆ బాబు తనకు పుట్టలేదని మనసులో కసి పెంచుకున్న తండ్రి కన్నతల్లి చెంతన ఉన్న ముక్కుపచ్చలారని మూడు నెలల బాలుడిని కన్నతండ్రి కత్తితో పొడిచి అతి దారుణంగా హతమార్చాడు. తన రక్తం పంచుకొని పుట్టిన మూడు నెలల బాబుని అతి కిరాతకంగా హత్య చేసిన భర్త పై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆ తల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొంది. నిజామాబాద్ ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి కథనం ప్రకారం.. నగరంలోని అశోక్ నగర్ ప్రాంతంలో నివాసం ఉండే బద్రే ప్రియాంక, ఆమె భర్త యువరాజు కు మూడు నెలల బాబు ఉన్నాడుఅయితే తన భర్త యువరాజు, తమ మూడు నెలల బిడ్డను తీసుకొని కనిపించకుండా పోయాడని బాధితురాలు గురువారం ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం యువరాజును అదుపులోకి తీసుకొని విచారించారు. తన భార్యపై అనుమానం పెంచుకొని, తమ మూడు నెలల బాబు తనకు జన్మించిన సంతానం కాదని అనుమానం పెంచుకున్నాడు.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.

### కన్నతండ్రే కాలయముడై ముగ్గురు బిడ్డలను హతమార్చాడు

# పకాశం జిల్లాలో తీవ్ర విషాదం



**అమరావతి :** కన్నతండ్రే ఆ పిల్లల పాలిట కాలయముడిగా మారాడు. గోరు ముద్దులు తినిపించిన చేతుల తోనే ముగ్గురు పిల్లల ప్రాణాలను తీశాడు. ఏ కష్టమొచ్చిందో తెలియదు కాని కన్న బిడ్డలనే కడతేర్చి ఆపై తాను ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ హృదయవిదారకర సంఘటన ఏపీలోని ప్రకాశం జిల్లా చీమకుర్తి కేవీ అగ్రహారంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..గ్రామానికి చెందిన సుధాకర్ అనే వ్యక్తి తన కూతుళ్లు అచ్యుత(11), పూజిత (9), లోహిత (8)లను మార్చాడు. అనంతరం తాను బలవన్మరణానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాలతోనే సుధాకర్ ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలిసింది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తుని చిన్నారి జ్ఞానేశ్వరి మిస్సింగ్

### సీసీ కెమెరాలో రికార్డైన కీలక దృశ్యాలు, అదొక్కటే కన్ఫ్యూజన్



**కాకినాడజిల్లా:** తుని చిన్నారి జ్ఞానేశ్వరి మిస్సింగ్ మిస్టరీ కొనసాగుతోంది. పాప కనిపించకుండా పోయి 13 రోజులు గడిచింది.. పోలీసులు పాప కోసం గాలింపు కొనసాగిస్తూనే దర్యాప్తును ముమ్మరం చేశారు. పోలీ సులు చిన్నారి కనిపించకుండా పోయిన రోజు నాటి సీసీ ఫుటేజ్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలో తాజాగా పెంపుడు శునకానికి సంబంధించి ఓ కీలక విషయం బయటపడింది. ఈ నెల 6న జ్ఞానేశ్వరి అదృశ్యమైన సంగతి తెలిసిందే.. పెంపుడు కుక్క కూడా కనిపించలేదు. తాజాగా సీసీ ఫుటేజ్‌లో పాప కనిపించకుండా పోయిన రోజు గ్రామంలోని మెయిన్ రోడ్డుపై ఈ శునకం తిరుగుతూ కనిపించింది.ఈ నెల 6న మధ్యాహ్నం 1.02 గంటల సమయంలో పెంపుడు శునకం ఆలయం దగ్గర రోడ్డుపై ఆందోళనగా తిరుగుతున్నట్లు సీసీ కెమెరాలో రికార్డైంది. ఈ ఫుటేజ్‌ను ఫాలో కాగా.. కొద్దిసేపటి తర్వాత కుక్క ఎటువైపు వెళ్లిందో జాడ తెలియలేదు. ఈనెల 9న శునకం ఇంటికి తిరిగి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ మూడు రోజులు కుక్క ఎక్కడికి వెళ్లిందనేది క్లారిటీ లేకుండా పోయి ంది. ఈ శునకం చిన్నారి కనిపించకుండా పోయిన మార్గంలో కాకుండా మరో వైపు నుం చి వచ్చింది. ఈ కుక్క సాయంతో పాపను కని పెట్టాలని చూసినా ఫలితం లేకుండా పోయింది.. శునకం కూడా చనిపోవడంతో పోస్ట్‌మార్టమ్ నిర్వహించారు. ఆ రిపోర్ట్ వస్తే ఏదైనా చెప్పగలం అంటున్నారు పోలీసులు.చిన్నారి జ్ఞానేశ్వరి కోసం ప్రతిరోజూ వంద లాదిమంది గాలిస్తూనే ఉన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బలగాలు స్థానిక చెరువులు, నేల బావుల్లో కూడా గాలించాయి. పాప కనిపించకుండా పోయిన ప్రాంతానికి సమీపంలో ఉన్న కొండపై ఎక్కడా అడవి జంతువులు, కొండ చిలువలు ఉన్నట్లు ఆధారాలు లేవు. అటవీ ప్రాంతంలో పాప జాడ తెలియకపోవడంతో పోలీసులు కిడ్నాప్ కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు. అనుమానితుల మొబైల్ నంబర్ల ఆధారంగా ఆరా తీస్తున్నారు. అటవీ ప్రాంతంలో జీడి పిక్కలు, పక్షులు, చిన్న జంతువుల్ని వేటాడటం కోసం వచ్చిన వెళ్లిన వారిపై ఫోక స్ పెట్టారు.. వారి వివరాలు సేకరిస్తున్నారు. పోలీసులు ఓవైపు చిన్నారి కోసం గాలింపు కొనసాగిస్తూనే కిడ్నాప్ కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుపతిలో ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ

## 74 కోర్సులు, 10వేలమంది విద్యార్థులు



**తిరుపతికి మరో ప్రతిష్టాత్మక సంస్థ**
**జేఎస్ఎస్ ఆఫ్ క్యాంపస్ ఏర్పాటు**
**మంత్రి లోకేష్ సమక్షంలో మీఖ**

**తిరుపతి:** తిరుపతికి మరో ప్రతిష్టాత్మక విద్యాసంస్థ రాబోతోంది. మైసూరుకు చెందిన జేఎస్ఎస్ (జగద్గురు శ్రీ శివరాత్రీశ్వర మహా విద్యాపీఠం) ఆధ్వర్యంలో జేఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆఫ్-క్యాంపస్ తిరుపతిలో ఏర్పాటు చేయనున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఏపీ ఉన్నత విద్యామండలి, జేఎస్ఎస్ మధ్య ఎంవోయూ చేసుకున్నారు. ఈ ఒప్పంద పత్రాలపై.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా.. అలాగే జేఎస్ఎస్ మహావిద్యాపీఠం తరఫున టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, జేఎస్ఎస్ ఏహెచ్ఈఆర్ ఛాన్సలర్ డా బి సురేష్ సంతకాలు చేశారు తిరుపతిలో జేఎస్ఎస్ ఏర్పాటు చేయబోయే క్యాంపస్‌లో మొత్తం 74 కోర్సులు (అడ్వాన్స్‌డ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీస్, మేనేజ్‌మెంట్, టూరిజం, లైఫ్ సైన్సెస్, లా, పాలసీ అండ్ గవర్నెన్స్, హెల్త్ కేర్, హ్యూమానిటీస్, బయోటెక్నాలజీ అండ్ బిహేవియరల్ సైన్సెస్ ) ఉంటాయి. ఏకంగా 10వేల మందికిపైగా విద్యార్థులు చదువుకునేలా క్యాంపస్ ఏర్పాటు చేస్తారు. జేఎస్ఎస్ క్యాంపస్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయంటున్నారు. మైసూరు జేఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (జేఎస్ఎస్ ఏహెచ్ఈఆర్)కు నాక్ నుంచి ఎ++ గుర్తింపుతో డీమ్డ్ యూనివర్శిటీగా ఉంది. ఎన్ఐఆర్ఎఫ్ 2025 యూనివర్శిటీల ర్యాంకింగ్స్‌లో 21వ స్థానం, ఓవరాల్ ర్యాంకింగ్స్‌లో 38వ స్థానంలో నిలిచింది. జేఎస్ఎస్‌కు దాదాపుగా 70 ఏళ్ల చరిత్ర ఉంది.. మనదేశంతో పాటుగా విదేశాల్లో 30 0కు పైగా విద్యా సంస్థలు ఉన్నాయి. ఈ క్యాం పస్ ఏర్పాటుతో రాష్ట్రంలోని ప్రతిభావం తులైన విద్యార్థులు, పరిశోధకులు ఇతర ప్రాం తాలకు వెళ్లాల్సిన పనిలేదంటున్నారు. ద 'తిరుపతిలో జేఎస్ఎస్(జగద్గురు శ్రీ శివరా త్రీశ్వర మహా విద్యాపీఠం) అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యు కేషన్ అండ్ రీసెర్చ్ ఆఫ్-క్యాం ఏర్పాటునకు జేఎస్ఎస్‌మహా విద్యాపంతో ఏపీ ఉన్నత విద్యామండలి అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. మైసూరు హెడ్ క్వార్టర్‌గా ఉన్న జేఎస్ఎస్ ఏహెచ్ఈఆర్ నాక్ నుంచి గుర్తింపు పొందిన డీమ్డ్ విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందింది' అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు .

# శ్రీకాకుళం జిల్లాలో రైలుకింద పడి


## ఇద్దరు పిల్లలతో సహా తల్లి ఆత్మహత్య



**అమరావతి :** శ్రీకాకుళం జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఓ తల్లి తన ఇద్దరు పిల్లలతో కలిసి రైలు కిందపడి బలవన్మరణానికి పాల్పడింది. ఈ విషాదకర సంఘటన పలా-కాశిబుగ్గ మున్సిపాలిటీలో జరిగింది. రైలు పట్టాల వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న మృత దేహాలను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలుతెలియాల్సి ఉంది.

# కృష్ణా జిల్లాలో విషాదం

## బిర్యాని తీసుకెళ్తానని వెళ్లి మృత్యు ఒడిలోకి



**అమరావతి :** కృష్ణా జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. బిర్యాని కోసం వెళ్లిన ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. ఉయ్యూరు మండలం తోమతోటి గ్రామానికి చెందిన అర్జునరావు(30) ప్రొక్లైన్ డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. బిర్యాని తీసుకొస్తానని ఇంట్లో చెప్పి అర్జునరావు బైక్‌పై ఉయ్యూరు వెళ్లారు.తిరిగి వస్తుండగా ఉయ్యూరు-తేలప్రోలు రహదారిలో కాటూరు వద్దకు రాగానే కారు, బైక్ ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో అర్జునరావు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.కుమార్తె ఉన్నారు.

## పండ్ల సాగుతో కడప రైతుకు రూ కోటికిపైగా ఆదాయం

# రెండు సలహాలతో భారీగా లాభాలు



**రాయలసీమ:** కరువు ప్రాంతంగా పిలిచే రాయలసీమలో రైతులు అద్భుతాలు చేస్తున్నారు. సంప్రదాయ పంటల్ని సాగుచేస్తూనే అధిక లాభాలు అందుకుంటున్నారు. వ్యవసాయ పద్ధతుల్లో చిన్న, చిన్న మార్పులు చేసి సేంద్రీయ ఎరువులతో అరటి, దానిమ్మ, బత్తాయి (చీనీ), మామిడి సాగు చేస్తూ అధిక దిగుబడిని అందుకుంటున్నారు. ఇటీవల అనంతపురం జిల్లాలో ఆపిల్ సాగు చేసిన రైతు సక్సెస్ అందుకుంటే.. తాజాగా కడప జిల్లాకు చెందిన రైతు సేంద్రీయ ఎరువులతో పాటుగా బిందు సేద్యంతో బత్తాయి సాగు చేసి అధిక దిగుబడితో భారీగా లాభాలు ఆర్జించారు.

కడప జిల్లా బి చెర్లోపల్లెకు చెందిన రైతు పేరం రామాంజులురెడ్డి 11 ఎకరాల్లో బత్తాయి సాగు చేశారు. రామాంజులు రెడ్డి మొదటి నుంచి ఉద్యానవనశాఖ అధికారుల సలహాలు పాటిస్తూ తన తోటకు బిందు సేద్యం (డ్రిప్) ఏర్పాటు చేసుకున్నారు. అందరు రైతుల్లా కాకుండా రసాయన ఎరువుల్ని వాడకుండా పేడ ఎరువు, ఆముదం, వేపచెక్క వంటి సేంద్రీయ ఎరువుల్ని మాత్రమే ఉపయోగించారు. బిందు సేద్యంతో పాటుగా సేంద్రీయ ఎరువులు ఉపయోగించడంతో చెట్లు బాగా పెరిగాయి.. చీడపీడల బెడద కూడా లేదు. మిగిలిన రైతులకు ఎకరానికి 8 నుంచి 10 టన్నుల దిగుబడి వస్తుంటే.. రామాంజులు రెడ్డికి మాత్రం ఎకరాకు 14 నుంచి 16 టన్నుల దిగుబడి వచ్చింది. 11 ఎకరాల్లో 180 టన్నుల దిగుబడి సాధించారు.బిందు సేద్యంతో పాటుగా సేంద్రీయ ఎరువుల కారణంగా కాయలు కూడా నాణ్యంగా వచ్చాయి. రామాంజులు రెడ్డి తోటలో కాయలు నాణ్యంగా ఉండటంతో వ్యాపారుల నుంచి మంచి ధర వచ్చింది. ఏకంగా టన్ను రూ. 98వేల నుంచి రూ. 1.05 లక్షల వరకు కొనుగోలు చేశారు. మిగిలిన రైతులు మాత్రం టన్ను రూ. 70వేల నుంచి రూ. 80వేల వరకు మాత్రమే విక్రయించారు. 11 ఎకరాల్లో పెట్టుబడి, మిగిలినవాటికి రూ. 25 లక్షల వరకు ఖర్చు చేశారు. పెట్టుబడి పోను ఆయనకు ఆదాయం దాదాపు రూ. కోటికిపైగా వచ్చినట్లు రైతు రామాంజులు రెడ్డి చెబుతున్నారు. అధికారుల సలహాలను పాటించి సేంద్రీయ ఎరువులు, బిందు సేద్యంతో ఈ రైతు అద్భుతం చేశారు.. అధిక లాభాలు అందుకున్నారు.

## ఏపీలో ఆ పిల్లలకు కూడా తల్లికి వందనం పథకం

## డబ్బులు ఇవ్వండి మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు

**ఆంధ్రప్రదేశ్:** ప్రభుత్వం ఈ ఏడాది తల్లికి వందనం పథకం అమలు చేసేందుకు సిద్ధమైంది. జులై మూడో వారంలో తల్లుల బ్యాంక్ అకౌంట్‌లలో డబ్బులు జమ చేసేందుకు కసరత్తు జరుగుతోందని అధికారులు విద్యాశాఖ మంత్రికి తెలిపారు. ప్రస్తుతం తల్లికి వందనం పథకానికి సంబంధించి తల్లుల ఆధార్ పరిశీలన ప్రక్రియ జరుగుతోంది. విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి లోకేష్ తల్లికి వందన పథకానికి సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేశారు. అనాథ పిల్లలకు కూడా తల్లికి వందన పథకం డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనాథ పిల్లల సంరక్షకుల వివరాలు సేకరించాలని, ఒకవేళ ఎవరూలేకపోతే కలెక్టర్‌కు పంపి, అక్కడి నుంచి పిల్లలకు డబ్బులు చేరేలా చూడాలని సూచించారు. అనాథ పిల్లల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేసే విధానంపై కూడా ఆలోచించాలన్నారు. ఏపీ ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం కింద రూ.15వేలు ఇస్తోంది.. వీటిలో రూ.13వేలు తల్లుల ఖాతాల్లో జమ చేస్తుండగా.. మిగిలిన రూ.2వేలు పాఠశాలల నిర్వహణ కోసం కేటాయిస్తున్న సంగతి తెలిసిందే. అంతేకాదు ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులకు సంబంధించి మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు ఇచ్చారు. ప్రైవేటు బడులలో నిర్ణయించిన ఫీజులను బోర్డులపై ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఫీజుల వివరాలు పబ్లిక్ డొమైన్‌లో కూడా అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థి మిత్ర కిట్లను ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న 2.03 లక్షల మంది విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ప్రైవేట్ స్కూళ్ల అనుమతుల విషయంలో అనవసరమైన నిబంధనలు తొలగించాలని మంత్రిలోకేష్ ఆదేశించారు.

### సాయికృష్ణ మిస్సింగ్ కేసులో కీలక పరిణామం

# సీఐ నాగరాజుపై కేసు నమోదు




**అమరావతి :** ఏపీలో సంచలనం సృష్టించిన గాదె సాయికృష్ణ మిస్సింగ్ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలు, వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ రంగ ప్రవేశంతో సీన్ మారిపోయింది. ప్రభుత్వ యంత్రాంగం దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసుకు సంబంధించి కృష్ణలకం సీఐ నాగరాజుపై పోలీసులు కేసు నమోదు చేశారు.గురువారం రాత్రి 11 గంటల సమయంలో బాధితుడి తల్లికి విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు బాధితుడి తల్లిని పిలిపించి మాట్లాడారు. ఆమె సీఐపై ఫిర్యాదు చేయగా వెంటనే నాగరాజుపై 127 (4), 127 (6), 103 (1), 238 బీఎన్ఎస్ సెక్షన్ల కింద నమోదు చేశారు. ఫిర్యాదు కాపీని సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి అందజేశారు.

## నా చావుకు కృష్ణలంక సీఐ నాగరాజే కారణం

## క్రాంతి కుమార్ సూసైడ్ సెల్ఫీ వీడియో వైరల్




**విజయవాడ:** కృష్ణలంక సీఐ నాగరాజు వివాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేగుతున్న సంగతి తెలిసిందే. ఇది కాస్తా రాజకీయ వివాదంగా మారడంతో.. అధికార విపక్షాల మధ్య ఇప్పటికే తీవ్ర మాటల యుద్ధం జరుగుతోంది. సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతుండటంతో ఇప్పటికే సీఐ నాగరాజును ఉన్నతాధికారులు సస్పెండ్ చేయగా.. ఈ వివాదం మాత్రం చల్లారడం లేదు. తమ కొడుకును తీసుకెళ్లి పోలీసులు లాకప్ డెత్ చేశారని అతడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్న వేళ.. ఇప్పుడు ఇంకో వ్యక్తి ఆత్మహత్యకు ముందు తీసుకున్న వీడియో నెట్టింట వైరల్ కావడం తీవ్ర దుమారం రేపుతోంది. ఆ వ్యక్తి కూడా సీఐ నాగరాజుపైనే ఆరోపణలు చేస్తుండటంతో.. సీఐ నాగరాజు చుట్టూ ఉచ్చు బిగుస్తోంది.తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ సెల్ఫీ వీడియోలో.. క్రాంతి కుమార్ అనే వ్యక్తి.. ఆత్మహత్యకు ముందు తీసుకున్నట్లు అర్థం అవుతోంది. తాను చనిపోవడానికి కృష్ణలంక సీఐ నాగరాజు వేధింపులే కారణమని క్రాంతి కుమార్ ఆ వీడియోలో ఆరోపించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే ఆ వీడియో మే 21వ తేదీన జరగ్గా.. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రాంతి కుమార్ అనే వ్యక్తి.. ఆంధ్రప్రదేశ్ ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పోరిపోగు వెంకటేశ్వరరావు కుమారుడు అని తెలుస్తోంది.అయితే క్రాంతి కుమార్ ఆత్మహత్య చేసుకోవడానికి కొద్దిసేపటి ముందు ఆ వీడియో రికార్డ్ చేసినట్లు సమాచారం. ఇక పోలీసుల వేధింపుల కారణంగానే తాను చనిపోవాలనే నిర్ణయం తీసుకుంటున్నట్లు సెల్ఫీ వీడియోలో అతడు చెప్పడం కలకలం రేపుతోంది. ప్రస్తుతం క్రాంతి కుమార్ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. సీఐ నాగరాజు 3 నెలలుగా తనను వేటాడి, వెంటాడి మరీ కొడుతున్నాడని.. తీవ్రంగా వేధిస్తున్నాడని.. క్రాంతి కుమార్ ఆరోపించాడు. ఇక తాను బతకలేనంటూ పాయిజన్ ట్యాబ్లెట్లు మింగేసినట్లు ఆ వీడియో వైరల్ అయింది.ఇక ఈ ఘటనపై ఇంటెలిజెన్స్ స్పెషల్ బ్రాం చ్ అధికారులు రహస్యంగా విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. వీడియోలో క్రాంతి కుమార్ చేసిన ఆరోపణలతోపాటు.. అతడి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులపైనా దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం. మరోవైపు.. కృష్ణలంక సీఐ నాగరాజును సస్పె ండ్ చేస్తూ ఇప్పటికే సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. రౌడీ షీటర్ సాయికృష్ణ మిస్సింగ్ కేసులో ఉన్నతాధికారులు సీఐపై చర్యలు చేప ట్టారు. తమ కొడుకు సాయికృష్ణను పోలీసులు తీసుకెళ్లి.. లాకప్ డెత్‌కు గురిచేశారని కుటుంబ సభ్యులు సంచలన ఆరోపణలు చేస్తు న్నారు. సాయికృష్ణ కనిపించకుండా పోవ డం.. అదే సమయంలో తాజాగా క్రాంతి కుమార్ సెల్ఫీ సూసైడ్ వీడియో వైరల్ కావ డంతో కృష్ణలంక పోలీసుల వ్యవహారం, మరీ ముఖ్యంగా సీఐ నాగరాజు వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

### అత్త త్వరగా చనిపోవాలంటూ 20 రూపాయల నోటుపై

## దేవుడికి వినతి కారణం ఏంటో క్లియర్‌గా చెప్పి మరీ




**అనంతపురం జిల్లా:** గుడికి వెళితే దేవుడ్ని భక్తులు రకరకాల కోరికలు కోరుకుంటారు. ఉద్యోగ రావాలనో, వ్యాపారం బావుండాలనో, అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలనో, ఏదైనా సమస్య ఎదురైతే అది త్వరగా పరిష్కారం కావాలనో దేవుడ్ని కోరుకుంటారు. దేవుడు ఆ కోరికల్ని త్వరగా నేరవేర్చాలని కొందరు చీటీ రాసి హుండీలో వేసి మొక్కుకుంటారు. కానీ ఆలయానికి వచ్చిన ఓ భక్తురాలు మాత్రం దేవుడ్ని వింత కోరిక కోరారు.. ఏకంగా తన అత్త చనిపోయేలా చూడాలని దేవుడ్ని వేడుకున్నారు. కరెన్సీ నోటుపై తన కోరికను రాసి దేవుడి హుండీలో వేశారు. ఆలయ హుండీని లెక్కిస్తున్న సమయంలో ఈ వింత కోరిక బయటపడింది. అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం పంపనూరులో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ఉంది. ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీలో భక్తులు కానుకల్ని లెక్కించారు. ఈ క్రమంలో ఓ రూ.20 నోటుపై రాసి ఉన్న కోరికను చూసి అందరూ అవాక్కయ్యారు. ఆ నోటుపై 'స్వామీ.. మా అత్త వేధింపులు తట్టుకోలేకపోతున్నాను.. తొందరగా మా అత్త చనిపోయేలా చూడు' అని రాసి ఉంది. మరో రూ.20 నోటుపై 'స్వామీ.. మా అత్త త్వరగా చనిపోవాలి' అని రాశారు. అత్త చనిపోవాలన్న వింత కోరిక గురించి తెలిసి హుండీ లెక్కించినవారితో పాటుగా ఆలయానికి వచ్చి భక్తులు అవాక్కయ్యారు. రోజూ ఈ ఆలయానికి వచ్చేవారిలో ఎవరో ఒక భక్తురాలు ఇలా నోట్లపై రాసి హుండీలో వేసి ఉంటారని అనుమానిస్తున్నారు. అత్తగారి చావు కోరుతూ హుండీలో నోటు వేయడం కాస్త వింత కోరికగా ఉన్నా.. సొంత కుటుంబ సభ్యుల నుంచి సమస్య ఎదురైతే ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇలా దేవుడికి మొర పెట్టుకున్నారా అనే చర్చ జరుగుతోంది.